ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
బుధవారం | 29 జనవరి 2025 | 11 పేజీలు



11లో

# పునరావాస గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

అధికారులకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం

# 'వన'దారుల్లో.. జన జాతర

- వనంలో గిరిజన జాతర
- మహా ఘడియలు మొదలాయె..
- నాగోబాకు జలాభిషేకం..
- కేస్లాపూర్‌లో ప్రారంభమైన నాగోబా జాతర
- అధికారుల సమక్షంలో మహాపూజలు
- ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నాగోబా జాతర
- తరలివచ్చిన గిరిపుత్రులు
- జాతరలో తొలిఘట్టం ఆవిష్కృతం

ఆదివాసీల అతిపెద్ద జాతరకు తెరలేచింది.. అడవి తల్లి పులకరించింది.. వనం జనారణ్యమైంది.. దారులన్నీ ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ వైపే సాగాయి.. హస్తిన మడుగు నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలంతో నాగోబాకు అభిషేకంతో జాతర మొదలైంది.. ముందుగా మెస్రం మహిళలు కోనేరులో జలాన్ని కొత్త కుండల్లో ఆలయం వరకు తీసుకొచ్చారు. ఆలయ ఆవరణలోని పుట్ట మట్టితో బౌల దేవతల విగ్రహాలను తయారు చేసి పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి నిర్వహించిన మహాపూజకు మెస్రం వంశీయులతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఇదిలా ఉండగా కేస్లాపూర్ వేదికగా వారం రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు.

ఆరాధ్య దైవాన్ని దర్శించుకునేందుకు ఆరు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా గిరి'జనం' తరలివస్తున్నది.. ఇక్కడి చెట్టు, పుట్టా జనారణ్యాన్నే తలపిస్తున్నది.

కేస్లాపూర్ నుంచి
ప్రభాత సమాచారం
ప్రత్యేక ప్రతినిధి







8



స్వామివారి అభిషేకానికి గంగాజలాన్ని తీసుకువస్తున్న మెస్రం వంశీయులు

# మంచిర్యాలలో ఇక నగర పాలన

- కార్పొరేషన్‌గా జీవో విడుదల చేసిన సీడీఎంఏ కమిషనర్ డాక్టర్ శ్రీదేవి
- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచన
- జీపీల్లోని రశీదులు, రికార్డులు, బ్యాంకు అకౌంట్లను సీజ్ చేయాలని ఆదేశం

మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మారుస్తూ సీడీఎంఏ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శ్రీదేవి మంగళవారం జీవో విడుదల చేశారు. మంచిర్యాల మున్సిపాలిటీలో నస్పూర్ మున్సిపాలిటీతో పాటు హాజీపూర్ మండలంలోని పోచంపాడ్, గుడిపేట్, నర్సింగాపూర్, నంనూరు, చందనాపూర్, ముల్కల్ల, కొత్తపల్లి, వేంపల్లి జీపీలను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. వీటికి సంబంధించిన రికార్డులన్నీ వెంటనే మంచిర్యాల మున్సిపాలిటీకి అప్పగించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.




# ముస్లింల బాంధవుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

- ఎమ్మెల్యేను ముస్లీం సమాజానికి దూరం చేసేలా కుట్ర చేస్తున్న బీఆర్ఎస్ నేతలు
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం
- బీఆర్ఎస్ నాయకులు ప్రజాభిమానం కోల్పోయి యువ ఆదివాసీ ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదు
- సోషల్ మీడియా వేదికగా అతస్య ప్రచారం చేస్తున్న వారిపై పోలీసుల చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో మైనార్టీ నేతల డిమాండ్ - 11లో

ఖానాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ అసత్య ప్రచారానికి తెరలేపిందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీని మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు సయ్యద్ కరీం, సయ్యద్ ఇసాఖ్, అబ్దుల్ ఖయ్యుమ్, సయ్యద్ ఎఖ్బాల్, ముజఫర్ అలీ ఖాన్, మహమ్మద్ జహీర్ అహ్మద్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది కోవర్టులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ముస్లీం సమాజాన్ని దూషించారనే విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఖానాపూర్‌లో భారత తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ విగ్రహ ఏర్పాటు అంశాన్ని తెరపైకి తెచ్చి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇర్ఫాన్ అనే నాయకుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పట్ల అనుచితంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అనుమతిలేని వెంచర్లపై చర్యలు

జిల్లాలో అనుమతి లేని వెంచర్లు, లేఅవుట్లపై చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ వెంకటేశ్ దోత్రే పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్రావుతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అనుమతి లేని వెంచర్లు, లేఅవుట్ల విషయమై పూర్తి వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు.

7



# విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

5

కలెక్టర్ వెంకటేష్ దోత్రే - బంబార ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ బస





## ఉపాధి కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆదిలాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో గల స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో వివిధ కోర్సుల శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం 11వ బ్యాచ్ పూర్తికానుందని, 12వ బ్యాచ్ లో వివిధ కోర్సులకు సంబంధించి ఆసక్తి గల అభ్యర్థులు ట్రైనింగ్ సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో ఫ్యాషన్ డిజైనింగ్, గార్మెంట్ మేకింగ్ (టైలరింగ్), కంప్యూటర్ ట్రైనింగ్, సీసీటీవీ రిపేరింగ్, సెల్ఫోన్ సర్వీసింగ్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకాలం మూడు నెలలు ఉంటుందని, శిక్షణ ముగిసిన అనంతరం పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఉత్తీర్ణులైన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెట్విన్ ద్వారా కోర్స్ సర్టిఫికెట్ అందిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఫోన్ నెంబర్ 9381789457, 9666691187 సంప్రదించాలన్నారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ ప్రత్యేకాధికారిగా ఖుష్బూ గుప్తా



**ఆదిలాబాద్, జనవరి 27 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ మున్సిపల్ ప్రత్యేకాధికారిగా జిల్లా స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా బాధ్యతలు చేపట్టారు. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర ఏర్పాట్లలో బీజీగా ఉన్నందున మున్సి పల్ కార్యాలయంలో కాకుండా ఉట్నూర్లోని ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలోనే ఈ బాధ్యతలు స్వీకరిం చా రు. ఈనెల 26న మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గ గడువు ముగియడంతో ప్రభుత్వం ఆమెను ప్రత్యేకాధి కారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. జాతర అనంతరం మున్సిపల్ కార్యాల యాన్ని సందర్శించి పాలన వ్యవహారాలపై అధికారుల తో సమీక్షించే అవకాశమున్నట్లు అధికారులు వెల్లడించారు.

## అక్రమ కలప స్వాధీనం

**సారంగాపూర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

మహావీర్ తండాలో నిల్వ ఉంచిన కలపను స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావు తెలిపారు. మహావీర్ తండా కుచేందిన జాదవ్ బలరాం ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 13 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కలప విలువ9 వేలు ఉంటుందన్నారు. దాడుల్లో డిప్యూటీ ఎఫ్ఆర్ఓ నజీర్ ఖాన్, సంతోష్, ఎఫ్బిఓ స్రవంతి, సుజాతాలు ఉన్నారు.



# విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి





- ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి
- 10వ తరగతి విద్యార్థుల ప్రేరణ, శిక్షణ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఎస్సీ, బీసీ వసతి గృహాల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ, శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు భయం వీడి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. పరీక్షలకు రానున్న రెండు నెలలు కీలకమని, సమయం వృధా చేయకుండ మీ కలలను నిజం చేసుకోవడానికి కృషి చేయాలనీ కోరారు. ఇప్పటికే సిలబస్ పూర్తయినందున ప్రత్యేక తరగతులకు వందశాతం విద్యార్థులు హాజరు కావాలని అన్నారు. సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సందేహాలను సంబంధిత ఉపాధ్యాయులు నివృత్తి చేయాలని సూచించారు. గత సంవత్సర 10వ తరగతి ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయడం, చదవడం ప్రాక్టీస్ చేయాలని అన్నారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు మీకు అండగా ఉంటారని, చదువులో క్రమశిక్షణను పాటిస్తూ నిబద్ధతతో లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని, మానసిక శక్తిని కాపాడుకోవాలని, ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ప్రోత్సకాలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల తీరును అధికారులు, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, వార్డెన్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి





- మృతదేహంతో గ్రామస్తుల ఆందోళన
- మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు
- గ్రామస్తుల రాస్తారోకో

**తలమడుగు, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

తలమడుగు మండలం ఖోడద్ గ్రామంలోని మూల మలుపు వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆదిలాబాద్ నుంచి సుంకిడి వైపు వెళ్తున్న లారీ, మహారాష్ట్ర నుండి ఆదిలాబాద్ వచ్చే బైక్‌ను వేగంగా ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహన దారుడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. వెంటనే గమనించిన ఖోడదు గ్రామస్తులు ప్రమాదానికి కారణం అయిన లారీని ఆపి పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న తలమడుగు ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కాగా ఖోడదు గ్రామస్థులు మృతదేహంతో పెద్ద ఎత్తున రాస్తారోక చేపట్టారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రమాదకర మూలమాలువు ఉండడంతో ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వెంటనే మూలమాలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డు, అలాగే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చెయ్యాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆందోళనతో రోడ్డు పై మీద కిలోమీటర్ల మేర ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

# టీయూడబ్ల్యూజేతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

## జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్

**బెజ్జూర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, జనరల్ సెక్రెటరీ ఎస్. సంపత్ కుమార్ మాట్లాడుతూ.. సమాజానికి సేవచేసే వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది టియుడబ్ల్యూజే ఒక్కటే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాత్రికేయ సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన చరిత్ర ఈ సంఘానికి ఉందని తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో పాత్రికేయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పాత్రికేయులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇండ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరు సంఘంలో సభ్యత్వం పొందాలని కోరారు. అనంతరం సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు ప్రకాష్ గౌడ్, జిల్లా నాయకులు మిలింద్ కుమార్, మండల పాత్రికేయులు శ్రీరామ మోహన్, కనుకుట్ల శ్రీనివాస్, జొరీగల శ్రీనివాస్, చాకటి శ్రీధర్, బెనికి దామోదర్, భోగ ప్రశాంత్, జావిద్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## గంటల వ్యవధిలో మిస్సింగ్ కేసు ఛేదన



**మందమర్రి, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తంగిళ్ళ సాత్విక్ (17) పదవ తరగతి చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం సమయంలో ట్యూషన్ కి వెళుతున్నానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లి దండ్రులు భయాందోళనలకు గురై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తక్షణమే పోలీసు అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి బ్లూ కోర్స్ సిబ్బందితో వెతకసాగారు. పోలీస్ అధికారులు బాబు వివరాలను సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపులో పంపించగా మంచిర్యాల పట్టణంలోని ఆటో యూనియన్ వారు సోషల్ మీడియాలో వచ్చిన కథనాన్ని చూసి బాబుని గుర్తుపట్టి సోమవారం రాత్రి ఎస్ఐ రాజశేఖర్ కి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సాత్విక్‌ను తల్లిదండ్రులకు అప్పగించారు.

## ఉపాధికల్పన ఆధ్వర్యంలో జాబ్ మేళా

**నిర్మల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఉపాధికల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ సెక్టార్ లోని పేటీఎం కంపెనీలో ప్లేస్మెంట్ జాబ్ మేళా ఈనెల 30న నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఐ.గోవింద్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు నిర్మల్ జిల్లాలోని ఆయా మండలాల్లో పేటీఎం కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేస్తారని, 50 ఉద్యోగ ఖాళీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు.ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు మాత్రమే ఈనెల 30న నిర్మల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించబోయే ఇంటర్వ్యూకు తమ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు సెల్ .నెంబర్. 9390227923, 9441535253 లకు సంప్రదించాలని గోవింద్ పేర్కొన్నారు.



## విద్యార్థులు అవకాశాన్ని అందిపుచ్చుకొని
# ఉన్నత స్థాయికి ఎదగాలి

■ మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ■ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు







**మంచిర్యాల, జనవరి 28 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రతతో చదువుతూ వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ ఉషోదయ ఉన్నత పాఠశాల మైదానంలో కలాంస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సెన్స్ (కె.ఐ.వై.ఈ.), యార్లగడ్డ అభిరామ్ మెమోరియల్ గ్రామ సేవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్స్పైర్ ఇండియా-2025 ఒక్క రోజు స్పేస్, డిఫెన్స్ ఎక్స్పో కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేంసాగర్ రావు, భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ చైర్మన్ సతీశ్రెడ్డి, ఎన్.ఆర్.ఎస్.సి. శివశంకర్లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవడంతో పాటు దేశ రక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇస్రో, సాంకేతికత రంగంలో చెందుతున్న అభివృద్ధి, స్పేస్లో మారుతున్న పరిణామాలపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శన ఏర్పాటు చేయడం విద్యార్థుల అదృష్టమని, ఈ అవకాశాన్ని వినియోగంచుకొని విజ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు భవిష్యత్తులో స్పేస్ డిఫెన్స్ రంగాలను ఎంచుకొని దేశ రక్షణలో పాలు పంచుకునేందుకు ఇది మంచి అవకాశమన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## కేంద్ర హోంశాఖ సహాయ
# మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు
### బాసర సరస్వతీ దేవి వసంత పంచమి వేడుకలకు రావాలని ఆహ్వానం



**ముథోల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)** హైదరాబాద్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని ఆయన నివాసంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్లు కలిశారు. ఈసందర్భంగా హోం శాఖ మంత్రితో ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ముథోల్, ఆదిలాబాద్, పార్టీ స్థితిగతులపై మంత్రి చర్చించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అయిన అంజిరెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బాసరలో సరస్వతి అమ్మవారి ఆలయంలో జరగనున్న వసంత పంచమి ఉత్సవాలకు రావాలని మంత్రిని ఆహ్వానించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. తప్పకుండా వస్తాను, ఒకవేళ వీలుకాని పక్షంలో మరోసారి బాసరకు వస్తానని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా అమ్మవారి ఆలయానికి ప్రసాదం స్కీంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీని ఇచ్చారు. వీరి వెంట బిజెపి యువ నాయకులు పట్టేపురం సతీష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

---

# వాహనం నడిపేటప్పుడు వారు గుర్తుకు రావాలి
### కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)** వాహనం నడిపేటప్పుడు వారు తప్పకుండా గుర్తుకు రావాలని, రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందుకు జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి రామచందర్ లతో కలిసి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అధిక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. వాహనాలు నడపేటప్పుడు కుటుంబ సభ్యులను గుర్తు చేసుకోవాలని, వారి గురించి ఆలోచించాలన్నారు. తొందర పాటు, వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి కుటుంబాలు రోడ్డున పండతాయని గుర్తు చేశారు. ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

---

# బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత



**జన్నారం, జనవరి 28 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు పూర్తిగా దగ్ధమైన గోల్కొండ పోచ మల్లు కుటుంబాన్ని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ మంగళవారం పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు నిత్యవసర సరుకులు దుప్పట్లను అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మంత్రి సీతక్కతో మాట్లాడి వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా 95000 తక్షణ సాయం అందించడానికి తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.. అనంతరం వారం రోజుల క్రితం బెహరన్ దేశంలో మృతి చెందిన కూకటికారి రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. తగిన సహకారం అందిస్తామని తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఏఎంసీ డైరెక్టర్గా నియమితులైన రేగుంట ప్రదీప్ను ఆత్రం సుగుణ, చిందం చంద్రయ్య సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుగులావత్ రవి, ఏఎంసీ డైరెక్టర్ ప్రదీప్, నాయకులు వెంకటయ్య, శ్రీనివాస్, రాజన్న పాల్గొన్నారు.

---



# విద్యార్థుల క్షేత్ర పర్యటన

**ముథోల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)** ముథోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బాసరలోని పద్మ మార్కేండయ సత్రంలో మగ్గంపై తయారు చేసే శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారి చీర నేతల పనిని సందర్శించారు. పద్మశాలీలు మగ్గంపై తయారు చేసే వస్త్రాలు చాలా అద్భుతంగా ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ అన్నారు. బాసర అమ్మవారికి ఈ చీరలతో అలంకరిస్తారని వెల్లడించారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నప్పటికీ చేనేత చీరలకు విలువనీయడం మన సంస్కృతి అని పేర్కొన్నారు. ఒక ధర్మాన్ని పరిరక్షించడం చాలా అద్భుతమైన విషయమని అన్నారు.ఈ వృత్తి పవిత్రమైనదని చాలాకష్టంతో కూడుకున్నదని, వివరించారు. ఇలాంటివి విద్యార్థులు సందర్శించడం వల్ల వృత్తిపట్ల గౌరవం పెరుగుతుందని, వారి శ్రమను తెలుసుకోగలుగుతారాని, వారి సాధక, బాదక విషయాలు, ఆర్థిక స్థితిగతులు అర్థం అవుతాయని వివరించారు. వృత్తి వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేంధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**కాగజ్నగర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)** ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 48 మందిని పరీక్షించగా అందులో 36 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.



---

# రక్త సేకరణలో రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌కు మొదటి స్థానం



**ఆదిలాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)** రక్త సేకరణలో ఆదిలాబాద్ రిమ్స్ బ్లడ్ బ్యాంక్ మొదటి స్థానంలో రావడం అభినందనీయమని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. మొదటి స్థానం పొందిన బ్లండ్ బ్యాంక్ సిబ్బందిని మంగళవారం ఆయన ఛాంబర్ లో సత్కరించారు. అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెటర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో రిమ్స్ ని బ్లడ్ బ్యాంక్ కు రక్త సేకరణ అయిందన్నారు. దీని కారణంగా రాష్ట్ర స్థాయిలో 53 బ్లడ్ బ్యాంకుల్లో ఆదిలాబాద్ కు మొదటి స్థానం రావడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తితో సిబ్బంది ముందుకు సాగుతూ జాతీయ స్థాయిలో కూడా అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. అవసరమైన వారికి రక్తం అందిస్తు సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ సుధాకర్, ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్ రమదేవి, సినియర్ నర్సింగ్ ఆఫీసర్ సంధ్య రాణి, సునీల్ కుమార్, సతీష్ రెడ్డి, సులేమన్ ఉన్నారు.

# బ్యాంకుల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ఉండాలి



## కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం

**కాగజ్‌నగర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం భద్రతా ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో పట్టణ ఇన్స్పెక్టర్, పి. రాజేంద్ర ప్రసాద్, సబ్-ఇన్స్పెక్టర్ సుధాకర్ లతో కలిసి కాగజ్ నగర్ డిఎస్పి, బి. రామానుజం సమీక్ష సమావేశం నిర్వహించారు. కాగజ్‌నగర్ లోని అన్ని బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం సెంటర్ లో వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని కాగజ్ నగర్ డిఎస్పి, రామానుజం సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాగజ్ నగర్ డిఎస్పి, బి. రామానుజం కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ డిఎస్పి, బి. రామానుజం మాట్లాడుతూ, బ్యాంకులు ,ఏటీఎం కేంద్రాల వద్ద ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ఉత్తమం అని అన్నారు. బ్యాంకు బ్రాంచ్, ఏటిఎం కేంద్రాలు నిర్దేశిత భద్రత ప్రమాణాల పాటించాలని సూచించారు. ప్రతి బ్యాంక్ బ్రాంచ్ వద్ద ఎలక్ట్రానిక్ అలారం సిస్టం అందుబాటులో ఉండాలని, బ్యాంకు కార్యాలయాలు, ఏటిఎం సెంటర్ వద్ద తప్పనిసరిగా పని చేసే సీసీ కెమెరాలు ఉండాలని డిఎస్పి పేర్కొన్నారు. ఏటీఎం సెంటర్ లోపల మాత్రమే కాకుండా బయట కూడా సీసీ కెమెరాలు ఉండాలని అన్నారు . ఏటిఎం సెంటర్ వద్ద సెక్యూరిటీ గార్డ్ లను అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని డిఎస్పీ తెలిపారు. భద్రత వ్యవహారాలు తప్ప మిగిలిన ఎటువంటి పనులు చేసేందుకు వీలు లేదని అన్నారు. బ్యాంకులలోకి ఎటువంటి ప్రమాదకరమైన వస్తువులు, ఆయుధాలు అనుమతించడానికి వీలులేదని అన్నారు. హెల్మెట్, మాస్క్ వంటివి బ్యాంకులలో నిషేధించాలన్నారు. ఏదైనా సమస్య వస్తే అలారం సిస్టం నుంచి నేరుగా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



### డిఎల్ఎస్ఏ స్టాల్‌ను పరిశీలించిన

## సీనియర్ సివిల్ జడ్జీ సౌజన్య

**ఇంద్రవెల్లి, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కేస్లాపూర్‌లో జరుగనున్న నాగోబా జాతరలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న లీగల్ స్టాల్ ను మంగళవారం డిఎల్ ఎస్ఏ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి బి సౌజన్య పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మూడు రోజులపాటు లీగల్ స్టాల్‌లో న్యాయవాదులు జ్యూడిషల్ సిబ్బంది ప్రజలకు ఉచితంగా న్యాయ సలహాలతోపాటు ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లీగల్ స్టాల్ ఈనెల 29 నుండి 31 వరకు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు జమీర్ ఖాన్ బానోత్ జగన్ నాయక్ బి. జైవంత్ రావు కుడెల్లి అశోక్ వినోద్ డిఎల్ఎస్ఏ సిబ్బంది శశికళ శ్యామ్‌లత తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడకండి.. అండగా ఉంటాం



**ముధోల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో మూడు రోజుల క్రితం మద్యం మత్తులో కన్నతల్లిని కొడుకు హత్య చేయగా అనాథగా మిగిలిన బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ కిరణ్ కొమ్రే మంగళవారం పరామర్శించారు. బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులైన గంగాధర్, పుష్పాల కు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తన వంతుగా ఆర్థిక సాయం అందజేసి బీఆర్ఎస్ పార్టీ తరుపున అన్ని విధాల ఆదుకుంటామని మనోధైర్యాన్ని కలిగించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కండిలా అశోక్, పోశెట్టి, నాయకులు శ్యామ్, కిలాజి మోహన్ ఎర్రం మహేష్ అష్ట కాలనీవాసులు పాల్గొన్నారు.

## గజిటెడ్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**బెజ్జూర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీ, క్యాలెండర్‌లను డిఆర్‌సి కాగజ్‌నగర్‌లో గెజిటెడ్ హెడ్ మాస్టర్ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మండల విద్యాధికారి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చంద్రశేఖర్, సిర్పూర్ ఎంఈఓడి వేణుగోపాలరావు ప్రధానోపాధ్యాయులు రవీందర్, వెంకట్రాజయ్య, మురళీ తతితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



**ఆదిలాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగాన్ని సవరించే కుట్రల్లో భాగమే దళితులు, దళిత మేధావులు, బహుజనులపై బీజేపీ నాయకులు దాడులతో పాటు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ ఆరోపించారు. యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆయన చిత్రపటాన్ని దహనం చేశారు. బండి సంజయ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు క్షమాపణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. యుద్ధనౌక గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వ మని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు చేయడం సరికాద న్నారు. గద్దర్ కు పద్మశ్రీ ఇవ్వమని తాము అడిగామని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంచి సేవలు అందించిన వారి పేర్లను ప్రభుత్వం ప్రతిపాధించిందన్నారు. అందులో గద్దర్ పేరు కూ డా ఉందన్నారు. దళితులు, బహుజనులపై దాడి జరిగిన సమ యంలో కాలికి కజ్జలు కట్టి ప్రజలను చైతన్యవంతులు చేశా రన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాడిన పాటలు ప్రజలను రాష్ట్రం సాధించేందుకు ఏకం చేసిందన్నారు. ఇవ్వని వదిలి గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పార్లమెంట్ అమిత్ షా అంబేద్కర్‌ను కించ పరిచేలా మాట్లాడారని. ఇప్పుడు గద్దర్ పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది మొత్తం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రల్లో భాగమేనని తాము భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం నాయకులు మేకల మల్లన్న, సుధీర్, రాఘవేంద్ర, నరేందర్, రఘు, లక్ష్మణ్, సుభాష్, స్వామి, సంటి రవి పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలి



## అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు ఇష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహంలో 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని, పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. 2025 వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, డైట్ చార్జీలు పెంచి నూతన మెనును అమలు చేస్తూ సకాలంలో పోషక విలువల ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కలిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ ప్రయత్న లోపం లేకుండా కృషి చేసి ఉన్నత చదువులతో ఎదగాలని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని సన్మానించడంతో పాటు జాతీయ స్థాయిలో అండర్-17 క్రికెట్ జట్టుకు ఎంపికైన జైపూర్ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహ విద్యార్థిని ఈ.సంజనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అధికారి డి. భాగ్యవతి, వసతి గృహ సంక్షేమాధికారులు పెండం శ్రీహరి, కొండా ధర్మానంద్ గౌడ్, మంద తిరుపతి, బొడ్డు శ్రీనివాస్, మోహిసిన్ అహ్మద్, నరేష్, ఎం. సరిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### నిర్మల్ ఆర్టీసీ డిపోలో

## ఉచిత కంటి శిబిరం



**నిర్మల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ లయన్స్ క్లబ్, కావేరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేశారు.సుమారు 81 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు చేశారు. అదేవిధంగా అవసరమైన మందులను సైతం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రవి కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మానవ శరీరంలో అన్ని అవయవాల కంటే కళ్ళు ప్రధానమైనవి అని తెలిపారు. ముఖ్యంగా ఆర్టిసి ఉద్యోగులకు కళ్ళు బాగుంటేనే ఎదురుగా వస్తున్న,వెళ్తున్న వాహనాలను స్పష్టంగా చూడగలుగుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్లు ఐ. రాజశేఖర్, నవీన్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చంద్రమోహన్, కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రోగ్రామర్ శంకర్రావు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్‌కు

## దరఖాస్తుల ఆహ్వానం

**నిర్మల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శిక్షణ, ఉపాధి, ప్లేస్మెంట్ ప్రోగ్రాం పథకంలో భాగంగా ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులో శిక్షణ పొందుటకై మైనారిటీలైన ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధ, పార్శీలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగ యువతీ యువకుల నుండి 'లాన్ ఇ- గవర్నెన్స్ అండ్ ఎడ్యుకేషన్ 'ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు నిర్మల్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి అర్.మోహన్ సింగ్ తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని మోహన్ సింగ్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి క్రైస్తవులు తప్ప మైనార్టీ వర్గానికి చెందిన వారై ఉండాలని చెప్పారు. 18-44సంవత్సరాల వయస్సు ఉన్నవారు మాత్రమే అర్హులని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకోబోయే అభ్యర్థులు తమ ఆధార్ కార్డు తో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రము విధిగా సమర్పించాలని కోరారు.గ్రామీణ ప్రాంత వారికి రూ.1 లక్ష 50 వేలు,పట్టణ ప్రాంతానికి చెందినవారు రూ.రెండు లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని మోహన్ సింగ్ తెలిపారు.

## ఈ నెల 29 నుండి
# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 29వ తేదీ నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ నుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 29న ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఎతిక్స్ హ్యూమన్ వాల్యూస్ (బాక్గ్ స్టూడెంట్స్కు మాత్రమే), 30వ తేదీన ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గం?ల వరకు పర్యావరణ విద్య, 31వ తేదీన ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 1వ తేదీన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ అంశాలలో క్వాలిఫైయింగ్ పరీక్షలు, 3వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు ప్రభుత్వ జూనియర్ (10), సాంఘిక సంక్షేమ (4), వెనుకబడిన తరగతుల సంక్షేమ (2), మైనార్టీ సంక్షేమ (2), కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు (3), ఆదర్శ పాఠశాల / జూనియర్ కళాశాలలు (5), టి.జి.ఆర్.జె.సి. (1), ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ (12) మొత్తం 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎం.పి.సి. ం బి.పి.సి. విద్యార్థులు 3 వేల 850 మంది, ఒకేషనల్ 1 వేయి 936 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు హైపవర్ కమిటీని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్ల నియామకం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. ఆధ్వర్యంలో బస్సులు నడపాలని, బి.ఎస్.ఎన్.ఎల్. ఆధ్వర్యంలో అంతరాయం లేకుండా ఇంటర్నెట్తో పాటు పారిశుద్ధ్యం, తాగునీరు, అత్యవసర వైద్య సేవలు, బందోబస్తు ఇతర సంబంధిత శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, బి.ఎస్.ఎన్.ఎల్. జె.టి.ఓ. కె.రాజేష్, విద్యుత్ శాఖ అధికారి సాయికృష్ణ పాల్గొన్నారు.



### భైరవదేవుని ఆలయంలో
## మాజీ మంత్రి పూజలు

**బేల (ఆదిలాబాద్), జనవరి 28 (ప్రభాత సమాచారం)**
బేల మండలంలోని సదల్‌పూర్‌లో జరుగుతున్న భైరవ దేవుడి జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న ఆలయంలో పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ మహా దేవ్, బై రామ్ దేవ్ లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ తరుపున ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆది వాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ అన్ని దేవాలయాలను అభివృద్ధి చేయడం జర్గిందని అన్నారు. కొమరం భీం స్మారకార్థం జోడె ఘాట్ నుండి మొదలు కొని, కేస్లాపూర్ లోనూ అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బిజెపిలు గిరిజన సంస్కృతులు, వారి ఆచారాలతో పాటు వారి సంక్షేమంపై ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. సదల్‌పూర్‌లో 2 కోట్ల తో కమ్యూనిటీ హాల్, రోడ్డు, బ్రిడ్జిలను నిర్మించామ న్నారు. నాయకులు నారాయణ, ప్రమోద్ రెడ్డి, సతీష్ పవార్, దేవన్న, విపిన్ కోడే, బాల్ చందర్‌తో తదితరులు పాల్గొన్నారు.

## పప్పు దినుసుల సాగు చేయాలి

**జన్నారం, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
వేసవిలో పప్పు దినుసుల పంటల సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు బి.గోపి, డాక్టర్ రుక్మిణి దేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాల రైతులకు వేసవిలో అపరాల పంటల సాగుపై అవగాహన కల్పించారు. పప్పు దినుసులకు మంచి డిమాండ్ ఉందని, పంటలు సాగు చేయాలన్నారు. ఏవో సంగీత, ఏఈవోలు త్రిసంధ్య, దివ్య, రైతులు పాల్గొన్నారు.



# 'ఆదివాసీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను విమర్శిస్తే ఉరుకునేది లేదు'

### అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి
### జిల్లా రాయల్ సెంటర్ అధ్యక్షులు మెస్రం దుర్గు పటేల్

**ఉట్నూర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
సామాజిక మాధ్యమం ద్వారా ఆదివాసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఖానాపూర్‌కు చెందిన ఇర్ఫాన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా రాయల్ సెంటర్ అధ్యక్షులు మెస్రం దుర్గు పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉట్నూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే పరువుకు భంగం కలిగించడంతో పాటు మతకలహాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇర్ఫాన్ అనే వ్యక్తి ఎమ్మెల్యే పై విష ప్రచారం చేస్తూ ముస్లిం సమాజాన్ని రెచ్చగొడుతున్నారని, మతకలహాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడని దీంతో ఆదివాసి సమాజం తీవ్ర మనస్థాపానికి గురవుతుందన్నారు. ఆదివాసి నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జీర్ణించుకోలేక అప్రతిష్టపాలు చేసే కుట్రలు చేస్తున్నారని దీంతో ఆదివాసులకు ముస్లింలకు మధ్య ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంపై ఆదివాసి యువత ఇప్పటికీ ఆగ్రహంగా ఉందని తక్షణమే ఇర్ఫాన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి పెద్దలు కోట్నాక్ దేవ్ శావ్, హీరో కొముర జాకు, మడవి ఆనందరావు, కోట్నక్ బారిక్ రావు, ఆత్రం ప్రేమ్ దాస్‌లు ఉన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే - బంబార గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాత్రి కలెక్టర్ బస

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వాంకిడి మండలంలోని బంబార గిరిజన బాలుర ఆశ్రమో న్నత పాఠశాలను మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ బస చేశారు. సరదాగా విద్యార్థులతో మాట ముచ్చటించి. విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. ఆశ్రమ వసతి గృహంలో అందిస్తున్న భోజన మెనూ వివరాలతో పాటు ఆరోగ్య విషయాల పై ఆరాతీశారు. ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా తెలుపాలని విద్యార్థులను కోరారు. నాణ్యమైన సరుకులతో పాటు రోజువారీగా తాజా కూరగాయలు తెచ్చి పిల్లలకు వడ్డించాలని సిబ్బంది ఆదేశించారు. రాత్రుల్లో ఉపాధ్యాయ సిబ్బంది స్థానికంగా ఉంటూ చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి. వారికి అర్థ మయ్యేలా బోధించి. వచ్చే పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచిం చారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. దిశ, ఆసిఫాబాద్ : రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించగా జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు. జిల్లా రవాణా శాఖ అధికారి రామచందర్‌లతో హాజరై ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు ట్రాఫిక్ రూల్స్ ప్రతిఒక్కరూ పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.



## గంజాల్ టోల్ ప్లాజా ఉద్యోగుల సమ్మె

**నిర్మల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా గంజాల్ టోల్ ప్లాజా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. 2009 నుంచి కొనసాగుతున్న ఈ టోల్ ప్లాజాలో ఉన్న కార్మికులకు 30 శాతం వేతనాలను పెంచి జాతీయ టోల్ ప్లాజా నిబంధనల ప్రకారం తగిన విధంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా నిర్మల్ జిల్లా కో-ర్డినేటర్ రాంకిషన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సుభాష్, జీవన్ రావు,మాజీ జెడ్పీటీసీ జీవన్ రెడ్డి, మహేష్ రెడ్డి, బస్వరాజ్ గంగపుత్ర,నయీమ్ ఉద్దీన్, మాసూద్ ఖాన్, జూబైర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై
## అసత్య ప్రచారం మానుకోవాలి
### ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్



**జైనూర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ భోజ్జు పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్ , మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ రషీద్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్ అన్నారు. మంగళవారం జైనూర్ మండల కేంద్రంలో ప్రజా సంఘాలు, నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖానాపూర్ ఎంఎల్ఏ వేద్మ బొజ్జు ముస్లిం వ్యతిరేకినని, ఆయన ముస్లిం లను ఉద్దేశించి దురుసుగా మాట్లాడినట్లు వైరల్ అవుతున్న వీడియో పై క్లియరిటి ఇచ్చారు. ఎంఎల్ఏ మాట్లాడిన 3 నిమిషాల 15 సెకండ్ల విడియోను ఎడిట్ చేసి కొంతమంది వేరే పార్టీకి చెందిన వారు ఎంఎల్ఏ పై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అసలు ఎంఎల్ఏ ముస్లిం లకు వ్యతిరేకంగా ఏమి మాట్లాడలేదని, సోషియల్ మీడియాలో ఓ వ్యక్తి చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. ఎంఎల్ఏ మాట్లాడింది సదరు వ్యక్తి గురించి నని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం మొత్తం ముస్లిం సమాజ పేరును వాడొద్దని ఆ వ్యక్తి ఇలాంటి పనులు మానుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంలో నాయకులు అహ్మద్ ఖాన్, షేక్ అబ్బు, షేక్ రహీం, షేక్ హైదర్,సయ్యద్ వసీం తదితరులున్నారు.



## సాగులో యూరియా వాడకం తగ్గించాలి

### అధికంగా యూరియాను వాడడంతో నేల సారం దెబ్బతింటుంది

### సేంద్రియ ఎరు వుల వినియోగం పెంచాలలి

**సోన్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

రైతులు పంటలకు యూరియా వాడకం తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ సూచించారు. మండలంలోని సిద్దులకుంటలో తక్కువ యూరియా వినియోగంతో మొక్కజొన్న సాగుచేస్తున్న రైతు కనకపురం ముత్యంరెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు అనుభవాలు తెలుసుకున్నారు. ఎకరాకు కేవలం మూడు బ్యాగుల యూరియాను రెండు దఫాలుగా వేసినట్టు తెలిపాడు. మొక్కజొన్న బోదెల మధ్య దూరం 50 సె.మీ ఉంచడం, సాళ్ల మధ్య సూర్యరశ్మి మొక్కలపై పడటం కారణంగా దోమ, పురుగు ఉధృతి చాలా తక్కువగా ఉందని రైతు వివరించాడు. ఎకరాకు 45 క్వింటాళ్ల దిగుబడి ఆశిస్తున్నట్లు తెలిపాడు. అనంతరం అంజిప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు యూరియా వాడకం తగ్గించాలని సూచించారు. నేలలో సేంద్రియ కర్బన శాతం పెరగాలంటే జీవన ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని తెలిపారు. దీనివల్ల మిత్ర పురుగులు పెరిగి నాణ్యమైన పంట దిగుబడి పొందవచ్చని పేర్కొన్నారు. ఏవో వినోద్ కుమార్, ఏఈవోలు అశోక్ కుమార్, ప్రగతి, రైతులు ఉన్నారు.

## ఈజీఎస్ పనుల కొలతల్లో తేడాలు

### కొలతల్లో తేడాలను గుర్తించిన అధికారులు

**బెల్లంపల్లి, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలో ఈజీఎస్ 2023-24 లో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మంగళవారం ఎంపీడీవో యంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఎంపీడీవో మహేందర్, ఏపీవో ఎస్తేర్ దేవిడ్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ తనిఖీ వేదిక సమావేశం సాదాసీదాగా సాగింది. జిల్లా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి జీ కిషన్, జిల్లా విజిలెన్స్ అధికారి ఎస్ కిరణ్, అంబుడ్స్ మెన్ ఎన్ శివరాం. ఎస్‌టీఎం ఈ వేణు. ఎస్ ఆర్పీ దేవేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనిఖీ బృందాలు మండలంలోని చాలావరకు గ్రామాల్లో పనులు చేస్తున్నప్పటికీ ఎంబీ రికార్డులో నమోదు చేయలేదన్నారు. పర్కులేషన్ టాంక్స్ కొలతల్లో తేడాలను గుర్తించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కిషన్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలో రూ 3.67 కోట్ల పనులు జరగగా ఈ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో చేపట్టిన రూ.20 కోట్ల పనులు ఫిబ్రవరి 20వ తేదీలోగా పూర్తిచేసి ఎంబీల్లో రికార్డ్ చేసేలా ఎంపీడీవో, ఏపీలు ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పనుల్లో వచ్చిన తేడాలపై కన్నాలలో రూ.2 వేలు, బట్వాన్‌ల్లి, చంద్రవెల్లి, పెర్కపల్లి, పాత బెల్లంపల్లి, అకెనపల్లిలలో రూ.ఒక్కో వెయ్యి, బూదాకుర్దులో రూ.3 వేలు, బుదాకలాన్‌లో రూ.2 వేలు ఈజీఎస్ సిబ్బందిపై పెనాల్టీ విధించారు. ఈ కార్యక్రమంలో మండల ఈసీ అనిల్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు సుష్మా, భార్గవ్, విజయ, సుధాకర్‌లతోపాటు పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు, డీఆ ఆర్పీలు పాల్గొన్నారు.

### జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్కతో

## సమావేశమైన ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పాయల్

- బాసరలో వసంత పంచమి ఏర్పాట్లపై చర్చ
- వేడుకలకు రావాలని మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



**ముథోల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో హైదరాబాదులో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కలిశారు. బాసర లో వసంత పంచమి ఏర్పాట్లపై చర్చించారు. తక్షణమే రెగ్యులర్ ఈవో ను నియమిం చాలని కోరారు. గతం కంటే పెద్ద మొత్తంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వసంత పంచమికి రావాలని మంత్రిని ఆహ్వానించారు. అదేవిధంగా ప్రభుత్వం బాసర ఆలయ పునర్నిర్మాణానికి వెచ్చించిన 42 కోట్ల నిధులకు సంబంధించిన పనులను ప్రారంభించాలన్నారు. నియోజకవర్గం లో పలు సమస్యలపై ఎమ్మెల్యే పటేల్ సమావేశమై మంత్రితో చర్చించారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : డీఈవో రామారావు

**ముథోల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

పదో తరగతి వార్షిక పరీక్షల్లో వడ్యాల్ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో రామారావు అన్నా రు. ఈమేరకు ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. పాఠశాలను మంగళవారం ఉదయం 8:30 గంటలకు సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. అనంతరం ప్రార్థనలో పాల్గొన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులకు హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తూ అందరూ ఉన్నత గ్రేడ్ పాస్ అయ్యేలా చూడాలని తెలిపారు. పాఠశాలకు గైర్హాజర్ అయ్యే పిల్లల విషయంలో తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని వారి వి ద్యాభివృద్ధిపై శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలోని కిచెన్ గార్డెన్ను పరిశీలించారు. ఎంఈవో అశోక్వర్మ, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ ఉన్నారు.

## వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి





**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావ్ పర్యవేక్షణలో మంగళవారం అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ టౌన్ ఎస్. ఐ సురేష్ మాట్లాడుతూ.వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని తల్లితండ్రులకు తెలపాలని ఎస్ .ఐ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని, తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్ని ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ టౌన్ ఎస్.ఐ సురేష్ , కళ బృందం సభ్యులు రాంచందర్, రోహిత్, చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకు ఖాతా కోసం క్యాంప్



**నిర్మల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

సోన్ మండలమాదాపూర్ క్లస్టర్ రైతుల సౌకర్యార్థం రైతు వేదికలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది పీఎం కిసాన్ తో పాటు ఉపాధి హామీ , పెన్షన్లు కేంద్ర ప్రభుత్వ పథకాలకు పోస్టల్ అకౌంట్ లింక్ అవుతున్న సందర్భంలో పోస్టల్ సర్వీస్ సౌకర్యంగా ఉంటుందన్నారు. అతి తక్కువ ప్రీమియం తో ఇన్సూరెన్స్ చేసుకొనే వెసులు బాటు ఉంది కాబట్టి ప్రతి ఒక్క రైతు , కూలి పని చేసేవారు అకౌంట్ కలిగి ఉండడం మంచిది , పెద్ద మొత్తంలో మాదాపూర్, పాక్‌పట్ల, పోచంపాడ్, లోకల్ వెల్మల్ రైతులు ఈ సందర్భంగా ఖాతాలు తెరవడం జరిగింది.. ముషారఫ్ కస్టమర్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణాధికారి అశోక్ కుమార్ పర్యవేక్షణలో ఖాతాదారులకు డిజిటల్ కార్డులు పంపిణి చేయడం జరిగింది, క్యాంప్ రేపు కూడా యధావిధిగా కొనసాగుతుందని సర్వీస్‌ను వినియోగించుకోవాలన్నారు. మాదాపూర్ క్లస్టర్ అని కాకుండా ఇతర క్లస్టర్ రైతులు ఈసౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గుస్సాడీ నృత్యానికి గిన్నిస్ రికార్డు

### సకల కళ డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందనికి అరుదైన గౌరవం



**ఇచ్చోడ, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘానికి ప్రపంచ గిన్నిస్ రికార్డులో స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జయతి జయ మామ భారతం అనే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం తరఫున మా బృందానికి అవకాశం రావడం అలాగే ప్రపంచ గిన్నిస్ రికార్డులో స్థానం దక్కడం మా అదృష్టమని భావిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే దేశ నలుమూలల నుండి అనేక ప్రాంతాల నుండి కళాకారులు రావడం మాతో కలవడం మేమంతా కలిసి నృత్యం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈ కీర్తిని మాకు దక్కించిన... భారత సంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సాంస్కృతిక శాఖ సెక్రెటరీ అరునిష్ చావ్లా సంగీత్ నాటక్ అకాడమీ డాక్టర్ సంధ్యారాణి, వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ నెల రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీలో మారుమూల ప్రాంతమైన మా ఆదిలాబాద్ జిల్లా నుండి మేము రావడం నెల రోజులపాటు ఉండడం విశేష పూర్వకంగా ఇక్కడ ప్రదర్శన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో కళాకారులు గంగారం నాగేష్ భాస్కర్ లక్ష్మణ్ సంజీవ్ సందీప్ సాగర్ పరుశురాం శ్రీకాంత్ ప్రకాష్ గోవింద్ రావ్ గంగారం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మిట్ కర్రతో పనులు చేసుకోవాలి

**కాసిపేట, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

వడ్రంగులు పర్మిట్ కర్రతో మాత్రమే పనులు చేసుకోవాలని ముత్యంపల్లి సెక్షన్ డిప్యూటీ రేంజ్ అధికారి ప్రవీణానాయక్ సూచించారు. మండలంలోని ముత్యంపల్లి సెక్షన్ కొండపూర్, ముత్యంపల్లి, ధర్మరావుపేట సెక్షన్ పరిధిలోని వడ్రంగులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా పర్మిట్ లేని కర్ర గుర్తించినట్లయితే యంత్రంతోపాటు కర్ర సీజ్ చేసి జరిమానా విధిస్తామన్నారు. ఇటీవల ధర్మరావుపేట సెక్షన్ పరిధిలో పర్మిట్ లేని కర్ర వాడిన వారిపై చర్యలు తీసుకున్నామన్నారు. బీట్ ఆఫీసర్లు కుమారస్వామి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతిలేని వెంచర్లపై చర్యలు

## అధికారులతో సమీక్షలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రే - రోడ్డు భద్రత అందరి బాధ్యత



**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అనుమతి లేని వెంచర్లు, లేఅవుట్లపై చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ వెంకటేశ్ దోత్రే పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్రావుతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అనుమతి లేని వెంచర్లు, లేఅవుట్ల విషయమై పూర్తి వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. దరఖా స్తులను పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతులు జారీ చేయాలని సూచించారు. లేఅవుట్ల కమిటీ అధికారులు జిల్లా స్థాయిలో నిబంధనల అమలుపై పర్యవేక్షించాలని తెలిపారు. తనిఖీ నిర్వహించి నివేదిక అందించాలని పేర్కొన్నారు. భవన నిర్మాణాలపై అందిన ఫిర్యాదులను రిజిస్టర్లో నమోదు చేసి, తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని సూచించారు. బహుళ అంతస్తులు, వాణిజ్య భవనాలు, అపార్ట్మెంట్ల యజమానులు నిర్మాణ పను ల ప్రారంభానికి ముందే అనుమతులు తీసుకోవా లని, నిర్మాణ సమయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. నోటీసులు అందుకుని సమాధానం ఇవ్వకుండా పనులు చేపట్టే వారిపై టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీపీవో భిక్షపతిగౌడ్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, ఆర్అండ్‌బీ అధికారి సురేశ్, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

**రోడ్డు భద్రత అందరి బాధ్యత...**

రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి బా ధ్యత అని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే పేర్కొన్నారు. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా రవాణాశాఖ అధికారి రాంచందర్ అధ్యక్షతన నిర్వహించిన రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరమని తె లిపారు. అజాగ్రత్తతో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులు కావొద్దని, వాహనాలు నడిపేటప్పుడు కుటుంబాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి కళ్యాణి, డీసీఆర్బీ డీఎస్పీ కరుణాకర్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధి కారిణి రమాదేవి, జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి సజీవన్, సీఐ రవీందర్, ప్రిన్సిపాల్ రాందాస్, ఎంవీఐలు, సిబ్బంది ఉన్నారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవీ విద్యుత్ తీగల కింద పంట వ్యర్థాలను తగలబెట్టొద్దని పవర్ గ్రిడ్ సంస్థ రామగుండం ఇంజినీర్ గౌతమ్ మంగళవారం సూచించారు. విద్యుత్ తీగల కింద పంట వ్యర్థాలను కాల్చితే సమీప జంతువులు, మానవులకు హాని కలిగే ప్రమాద ముందని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

---

## జాబ్ మేళకు స్పందన..



**ఆదిలాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

పేటీఎంలో పని చేసేందుకు గాను ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు స్పందన వచ్చింది. మంగళవారం ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులకు పేటీఎం ప్రతినిధులు ఉస్మాన్, కిరణ్ కుమార్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. చేసే పని గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉపాధి కల్పన గోవర్ధన్ మాట్లాడుతూ ప్రయివేట్ రంగాల్లో వస్తున్న అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదవ తరగతి పాసైన ప్రతి ఒక్కరు ఎంప్లాయిమెంట్ కార్డులను తీసుకోవాలన్నారు. ప్రయివేట్ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు తమ శాఖ తరపున కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పేటీఎంలో 50 ఖాళీల కోసం జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, నిరుద్యోగులు హాజరయ్యారని తెలిపారు.

### అప్పుల బాధతో మనస్థాపం చెంది

## ఒకరి బలవన్మరణం

**ఇచ్చోడ, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

తను చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపం చెంది జీపీ మల్టీపర్పస్ వర్కర్ మృతి చెందిన ఘటన ఇచ్చోడ మండలంలో మంగళవారం జరిగింది. బోరిగామ గ్రామానికి చెందిన బోల్లి రాజు జీపీ మల్టీపర్పస్ వర్కర్ గా పని చేస్తున్నాడు. గ్రామ సంఘం నుండి అప్పులు తీసుకున్నారు. తీసుకున్న అప్పులు ఎలా చెల్లించాలో తెలియక మనస్తాపం చెంది గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ భూమిలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

---

### అనుచిత వ్యాఖ్యలు చేసిన

## ఇర్ఫాన్‌పై కేసు నమోదు చేయాలి

### తుడుం దెబ్బ నాయకుల డిమాండ్



**ఉట్నూర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ ఉద్యమాలలో గుర్తింపు పొందిన ఉద్యమ నాయకుడు, ఖానాపూర్ నియోజకవర్గం శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌పై ఖానాపూర్‌కు చెందిన ఇర్ఫన్ ఎండిసి వాట్సాప్ గ్రూప్‌లో సోషల్ మీడియాలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో మూడు దశబ్దాల తరువాత గెలిచి చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై ఖానాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సాహించరానిదని అన్నారు. అతడి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొట్నాక భారీక్ రావు, పెందోర్ త్రిమూర్తి, పెందోర్ మధు, మెస్రం మోతిరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఇన్ఫెక్షన్ లేని ఆస్పత్రిగా

## రిమ్స్‌ను తయారు చేయడమే లక్ష్యం

### రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్



**ఆదిలాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

ఇన్ఫెక్షన్ లేని ఆస్పత్రిగా రిమ్స్‌ను తయారు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. మంగళవారం హెచ్ఐసీసీ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ట్రైనర్ సిమ్మి కుమారీ వ్యర్థాల వేరు గురించి నర్సింగ్ సిబ్బందికి ప్రొజెక్టర్గాద్వారా వివరించారు. ఏ రంగుడబ్బలో ఏ వ్యర్థాలు వేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ రిమ్స్ ఎలాంటి ఇన్ఫెక్షన్ వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటవీల కోయంబత్తూర్లో జరిగిన సమావేశంలో బయోవెస్ట్పై శిక్షణ ఇచ్చారన్నారు. ఇందులో పాల్గొన్న తరువాత ఇక్కడి సిబ్బందికి కూడా బయోవెస్ట్పు అవగాహన కల్పించేల ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఏ రంగు డబ్బాలో ఎలాంటి వెస్ట్ వేయాలో వారికి తెలిసిన కూడా మరోసారి అవగాహన శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు సందీప్ జాదవ్, పద్మవతి ఉన్నారు.

---



## కాంగ్రెస్‌తో అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్సీ దండె విఠల్

### పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

**కౌటాల, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ దండే విఠల్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గురుడుపేట, గుడ్లబోరి, తలోడి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి రాష్ట్రం ప్రభుత్వం అనేక పథకాలు అములు చేస్తోందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలువురు కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వా నించారు. ఆయా కార్యక్రమాలో జెడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ ఎంపీపీ బసర్కార్ విశ్వనాధ్, నాయకులు శ్రీవర్ధన్, ఉమామహేశ్, తిరుపతి, రవీందర్ గౌడ్, డబ్బా బాపు, పాపయ్య పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**సారంగాపూర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చించోలి(బి) ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్టేల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్కు ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయుడు రమేశ్ తెలిపారు. ఈ పోటీలకు పాఠశాల నుంచి తబస్సుం, అశ్విత, హిమబిందు, సా యిగణేశ్, విశాల్, ఇషాక్ ఎంపికై నట్లు వెల ఫ్లడించారు. వీరు జనవరి 29 నుంచి 31 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎంఈవో మధుసూదన్, హెచ్ఎం రమేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



---

### ఆదిలాబాద్ డైట్ కళాశాలలో

## అలరించిన ఫ్రెషర్స్ డే

**ఆదిలాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని డైట్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగాపాల్గొన్నారు. సీనియర్‌లు జూనియర్‌లకు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు అలరించారు. సినిమా, జానపద పాటలపై నృత్యాలు చేస్తు హెూరెత్తించారు. తోటి విద్యార్థులు కేరింతలు కోడుతూ వారిని మరింత ఉత్సహపరిచారు. సీనియర్లు చేసిన నృత్యాలు, ఇతర కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.







# మెరిసి.. మురిసిన కేస్లాపూర్



■ వనంలో గిరిజన జాతర ■ మహా ఘడియలు మొదలాయె.. ■ నాగోబాకు జలాభిషేకం ■ కేస్లాపూర్‌లో ప్రారంభమైన నాగోబా జాతర

■ అధికారుల సమక్షంలో మహాపూజలు ■ ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నాగోబా జాతర

■ తరలివచ్చిన గిరిపుత్రులు ■ జాతరలో తొలిఘట్టం ఆవిష్కృతం ■ అర్ధరాత్రి పూజలకు హాజరైన ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, కలెక్టర్, రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నాగోబా జాతర మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఆదివాసీ సంస్కృతి అద్దం పట్టేలా మెస్రం వంశీయులు సంప్రదాయ పూజలు నిర్వహించారు. ఉదయం కేస్లాపూర్‌లోని మురాడి నుంచి నాగోబా విగ్రహం, పూజ సామగ్రితో బయలుదేరారు. డోలు, తుడం, కాలీకోమ్, పెప్రే వాయిస్తూ పవిత్ర గంగాజలంతో నాగోబా ఆలయానికి చేరుకున్నారు. ముందుగా మైసమ్మ దేవతకు పూజలు చేసి ఆలయంలోనికి ప్రవేశించారు. నాగోబా దర్శనం అనంతరం సంప్రదాయ పూజలు షురూ చేశారు. 22 కితల వారీగా మహిళలు, ఆడపడుచులు వంశపెద్దల ఆశీర్వాదం తీసుకుని కుండలు అందుకున్నారు. వంశ అల్లుళ్లు, ఆడ పడుచులు కొత్త కుండలతో మర్రిచెట్టు వద్ద ఉన్న కోనేరుకు చేరుకున్నారు. సేకరించిన నీటితో ఆలయానికి వచ్చారు. ప్రధాన కితకు చెందిన వారు సంప్రదాయ వాయిద్యాలు వాయించగా పాత మట్టి పుట్టలను అల్లుళ్లు తవ్వారు. ఆ మట్టితో ఆడపడుచులు తిరిగి కొత్త పుట్టలు తయారు చేశారు. సతీదేవత ఆలయం ఎదుట ఏడు వరుసలతో బౌలను తీర్చిదిద్దారు. దానిని గర్భగుడిలో పొందు పరిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అర్ధరాత్రి నాగోబాకు మహాపూజ...**

సంప్రదాయ పూజల అనంతరం రాత్రి 9 నుంచి 11 గంటల వరకు పాదయాత్ర ద్వారా తీసుకొచ్చిన పవిత్ర గంగాజలంతో ఆలయాన్ని శుద్ధి చేశారు. నాగోబాను అభిషేకించి మహాపూజ తంతు నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుబ్బు గుప్తా ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పూజలు చేసి మొక్కులు షురూ చేశారు. జాతర ప్రారంభమైనట్లు వంశపెద్దలు ప్రకటించారు. కార్యక్రమంలో మెస్రం పటేల్ వెంకట్రావ్, కటోడ మెస్రం కోసు, వంశ పెద్దలు కోసేరావ్, బాదిరావ్, లింబారావ్, దాదారావ్, తిరుపతి, వంశ ఉద్యోగులు మనోహర్, దేవ్వ్, సోనేరావ్ తదితరులున్నారు.

**భేటింగ్...**

అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజాము 3గంటల వరకు భేటింగ్ నిర్వహించారు. వంశంలోని కొత్త కోడళ్లు సుమారు వంద మందికి పైగా ఇందులో పాల్గొన్నారు. సతీదేవత, నాగోబా ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం వారు పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంతో వారు పూర్తి గా మెస్రం వంశంలో చేరినట్లుగా భావిస్తారు.

**తరలివచ్చిన భక్తులు...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్ర, చత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల నుంచి మెస్రం వంశీయులు, భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం, ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అలాగే ఆర్టీసీ స్పెషల్ బస్సులను నడిపింది.

**నాగోబా.. వారి ఆరాధ్యదైవం...**

ఆచార, సంప్రదాయాలంటే ప్రాణం. నిండు మనసుతో ప్రత్యేక పూజలు చేసి కొలుస్తారు. పౌర్ణమికి శ్రీకారం చుట్టి అమావాస్యకి కీలక ఘట్టానికి చేరువవుతారు. తెల్లని వస్త్రాలతో స్వచ్ఛతకు ప్రతీకగా నిలుస్తారు. పవిత్ర గంగాజలం కోసం మైళ్ల దూరం సైతం లెక్కచేయరు. సామూహిక పాదయాత్రతో ముందడుగు వేస్తారు. ఆరాధ్య దైవాన్ని అభిషేకించి గిరిజన జాతరకు శ్రీకారం చుడుతారు. ఆడపడుచులు, అల్లుళ్లకు పెద్దపీట వేస్తూ ఆనవాయితీ తప్పని ఆ గిరిపుత్రులే మెస్రం వంశీయులు. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా తమ ఇలవేల్పును ఆరాధించారు. మహాపూజకు శ్రీకారం చుట్టారు. కేస్లాపూర్‌ను భక్తజన సందడిగా మార్చారు.

















# భక్తజనసంద్రం

## మహాకుంభమేళాకు పోటెత్తిన జనం







- రేపు మౌని అమావాస్య
- పితృదేవతలకు ప్రీతికరం
- దానధర్మాలు..నదీ స్నానాలకు పరమ పవిత్రం
- ఒక్క రోజే పదికోట్ల మంది వస్తారని అంచనా
- రాష్ట్రం నుంచి భారీ ఎత్తున తరలి వెళ్తున్న భక్తులు

ప్రభాత సమాచారం మహాకుంభ మేళలో స్నానమాచరించ డమే ఎంతో పుణ్యం. ఈ నెల 29న మౌని అమావాస్య. కుంభమేళా జరుగుతున్న వేళలో ఈ అమావాస్య ప్రత్యేకమైనదిగా పురాణాలు పేర్కొంటున్నాయి. మౌని అంటే సంస్కృతంలో మౌనంగా ఉండటం. ఈ దినాన మౌనదీక్ష పాటించాలి. ఎవరితోనూ మాట్లాడకుండా పూర్తిగా మౌనంగా ఉండాలి. మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో సాధువులు, యోగసాధకులు దీన్ని పవిత్రంగా పరిగణిస్తారు. శాస్త్రాల ప్రకారం మన ఆలోచనలకు మూలబిందువు చంద్రుడు. అమావాస్య కావడంతో ఆ రోజున చంద్రుని ప్రభావం ఉండదు. అందుకనే మన నోటి నుంచి వచ్చే మాటలపై నియంత్రణ ఉండదు. వీటి నియంత్రణకే పూర్తిగా మౌనం పాటించాలి. మన మనసుపై నియంత్రణ లేకపోతే ఏం మాట్లాడుతామో ఏం చేస్తామో తెలియదు. అందుకే పూర్తిగా మౌనంగా ఉండాలి. దీంతో అంతఃశుద్ధీకరణ జరుగుతుంది. అమితు మౌని అమావాస్య సందర్భంగా భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఎవరికీ ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యూపీ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

### అమావాస్యకు ఎంతో ప్రాధాన్యం..

ఆధ్యాత్మికంగా ఈ రోజు గంగానదిలో ప్రత్యేకించి త్రివేణి సంగమంలోని జలాలు అమృతంతో సమానంగా ఉంటాయి. ఈ సమయంలో పుణ్యస్నానమాచరిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. ఇంత పవిత్రదినం కావడంతో ఈ రోజే కొత్తగా నాగ సాధువుల్లో చేరేవారికి దీక్షఇస్తారు. రావిచెట్టు నీడలో దీపాలు వెలిగించి పితృదేవతలకు తర్పణం కూడా పెడుతారు. హిందూ సంప్రదాయంలో అమావాస్యకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ రోజున విష్ణుమూర్తి, సూర్యభగవానులను పూజిస్తారు. ముఖ్యంగా పుష్య అమావాస్య లేదా మౌని అమావాస్య మరింత ప్రత్యేకమైంది. ఈ రోజున రాగిగిన్నెలో స్వచ్ఛమైన నీరు, ఎర్ర చందనం, ఎర్రటి పూలు వేసి.. ఆ నీటిని సూర్యుడికి సమర్పించాలి. పూర్వీకుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఉపవాసం ఉండి దానధర్మాలు చేయాలి. తులసి మొక్కను పూజించి, తులసికోట చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల పితృ దేవతల దోషాలేమైనా ఉంటే తొలగిపోతాయి. పురాణ కథనం ప్రకారం అమావాస్య రోజున గంగమ్మ తల్లి అమృతంగా మారి ఆకాశం నుంచి కిందికి దిగివస్తుందని అందరి నమ్మకం. ఈ రోజున గంగానదిలో స్నానం చేస్తే పరమపుణ్యమని, అలా అవకాశం లేకుంటే మరో నదిలోనైనా స్నానం చేయాలన్నది పెద్దల మాట. పుష్య అమావాస్య రోజున చేసే సత్కార్యాలకు గొప్ప ఫలితాలు లభిస్తాయి. ఈ అమావాస్యను లఘు పితృపక్షంగా పరిగణిస్తారు. ఈ రోజున భగవద్గీత పఠించాలి. రావిచెట్టుకు నీరుపోసి, దాని వద్ద దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల కూడా పితృదేవతలకు పుణ్యలోక ప్రాప్తి కలుగుతుంది.

### దారులన్నీ అటువైపే..

ఈ క్రమంలో మహా కుంభమేళా దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే కదులుతున్నాయి. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది. విభుదు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజైనా త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినం.. మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు. మౌని అమావాస్య ధ్యానానికి, జ్ఞానానికి చిహ్నం. ఈరోజు మౌనంగా ఉంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు.







### విద్యార్థుల భవిష్యత్తుపై
# మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 28 (ప్రభాత సమాచారం)** పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ, రహదారి భద్రత అంశాలపై డి.సి.పి. భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అబ్కారీ-మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలల స్థాయిలో ప్రహరీ క్లబ్స్ నిర్వహించడం జరుగుతుందని, బుధవారం పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ల ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగు చేయకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనదారులు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, రహదారిపై వాహనం నడిపే సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, వాహనం నడిపే సమయంలో ఏకాగ్రతతో నడపాలని, మానవ తప్పిదాల కారణంగానే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మాదకద్రవ్యాల సంబంధిత కేసులలో 2024 సంవత్సరంలో మాదకద్రవ్యాలకు సంబంధించి 63 కేసులు నమోదు కాగా 167 మంది అరెస్టు అయ్యారని, 2023 సం?లో 53 కేసులలో 82 మంది అరెస్టు అయ్యారని తెలిపారు. మాదకద్రవ్యాల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని, 35 మందిని డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100లో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో రేడియం సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### యువతిని మోసగించిన
# వ్యక్తికి 20 ఏళ్ల జైలు

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)** యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్షతోపాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ మంగళవారం తీర్పు చెప్పారు. రెబ్బెన సీఐ బుద్దె స్వామి కథనం ప్రకారం.. రెబ్బెన మండలం ఖైర్ గూడకు చెందిన యువతి తన భర్తతో విడాకులు తీసుకుని కూలీ పని చేసుకుంటూ తల్లి ఇంట్లో ఉంటోంది. ఈక్రమంలో యువతి సోదరుడు తెల్జరి వినోద్కుమార్ స్నేహితుడు గోలేటి పంచాయతీ పరిధి దుగ్గపూరు చెందిన జక్కుల శివకుమార్ యువతి ఇంటికి వెళ్తుండేవాడు. ఈక్రమంలో ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడ్డాడు. యువతిని పెళ్లి చేసుకోవాలని కుటుంబసభ్యులు శివకుమార్ను అడుగగా నిరాకరించాడు. 2000 సెప్టెంబర్ 17న యువతి రెబ్బెన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై దీకొండ రమేశ్ కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. పీపీ జగన్మోహన్ రావు, సీడీవో అండ్ లైజనింగ్ అధికారి ఏఎస్సై రాంసింగ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువైంది. నిందితుడు శివకుమార్కు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నిందితుడి తల్లి జక్కుల భాగ్య, తండ్రి గట్టయ్య, చెల్లె బొన్కుర్ శిరీషలకు ఒక్కొక్కరికి రూ. 5200 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు రెబ్బెన సీఐ తెలిపారు. నిందితులకు శిక్షపడేలా చేసిన డీఎస్పీ చిత్తరంజన్, సీఐ బుద్దే స్వామి, ఎస్సై చంద్రశేఖర్లను ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

---

# విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలి







**ఆదిలాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)** పాఠశాల కళాశాల వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులు చదువుతూ పాటు ఆట ల్లోనూ ప్రతిభ కనబరచాలని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా విద్యార్థులకు సూచించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యం లో మంగళవారం19వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ శ్యామలా దేవి జెండా ఊపి ప్రారంభిం చారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైనా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో మొత్తం 250 మంది విద్యార్థులు పాల్గొని కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్యారమ్స్, చెస్, రన్నింగ్ 190 మీటర్లు, స్కిప్పింగ్ పోటీలలో పాల్గొని మొదటి, రెండవ బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి. డి ఎస్.డి.ఓ సునీత, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, పిఈటిలు పాల్గొన్నారు.

---

# 'నాగోబా జాతర' సీఎం రేవంత్ రెడ్డి కీలక సందేశం

**ఇంద్రవెల్లి, జనవరి 28 (ప్రభాత సమాచారం)** నాగోబా జాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. వనమే ఆలంబనగా అత్యంత నియమనిష్టలతో ఆదివాసీలు అందరు జరుపుకునే వేడుక "నాగోబా జాతర" అని, గిరిజన సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు. పుష్య అమావాస్య నాడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్లో అంబరాన్నంటే ఈ ఆదివాసీ సంబురం తెలంగాణ సాంస్కృతిక వైభవమని పేర్కొన్నారు. దేశంలో రెండో అతిపెద్ద ఆదివాసీ వేడుకలో ఆధ్యాత్మిక వెలుగులు నింపే ఆదిశేషువు కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ఈ కీలక సందేశం విడుదల చేశారు. కాగా, నాగోబా జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన మహా జాతర ఇది. గోండుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక నాగోబా జాతర, ఆదివాసీ, గిరిజనులు ఈ జాతరను ఘనంగా జరుపుకుంటారు. ఇవాళ రాత్రి నాగోబాకు మెస్రం వంశీయులు మహాపూజ చేయనున్నారు. ఫిబ్రవరి 4 వరకు కేస్లాపూర్లో నాగోబా జాతర జరగనుంది. ఈ జాతరకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. దాదాపు 600 మంది పోలీసులు,100 సీసీ కెమెరాల నడుమ జాతరకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు.

---

# గుస్సాడీ నృత్యానికి గిన్నిస్ రికార్డు

**ఆసిఫాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)** తిర్యాణి మండలం దంతనపల్లి భీమయ్యక్ పీవీటీజీ కొలాం గుస్సాడీ బృందం గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా బృందం ప్రతినిధి గంగారాం, లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంగారాం, లక్ష్మణ్ మాట్లాడారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల కోసం 5వేల మంది నృత్య కళాకారులను ఎంపిక చేయగా ఇందులో 2,800 మంది గిరిజన కళాకారులకు అవకాశం కల్పించారన్నారు. వీరికి నెలపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. గణతంత్ర వేడుకల్లో 'జయతి జయమును భారతం' అనే పాట మీద వీరు ఆదివాసీ సంస్కృతిని గుస్సాడీతో నృత్యం ద్వారా తెలిపి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నట్లు వివరించారు.

---

### బైక్ అదుపు తప్పి
# యువకుడు మృతి

**మంచిర్యాల, జనవరి 28 (ప్రభాత సమాచారం)** మండలంలోని ఎల్లంపల్లి వద్ద బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందాడు. హాజీపూర్ ఎస్సై గోపతి సురేశ్ కథనం ప్రకారం.. లక్సెట్టిపేట మండలం లక్ష్మీపూర్కు చెందిన కందుల నాగరాజు ఎన్టీపీసీలో ప్రైవేట్ విధులు నిర్వహిస్తూ స్థానిక ఎల్కపల్లిలో ఉంటున్నాడు. సోమవారం రాత్రి లక్ష్మీపూర్కు బైక్పై బయల్దేరాడు. ఎల్లంపల్లి కట్ట చివర గుడిపేట శివారులో మూలమలుపు వద్ద అదుపు తప్పి కిందపడటంతో మృతిచెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

---



















- ఎమ్మెల్యేను ముస్లిం సమాజానికి దూరం చేసేలా కుట్రలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- బీఆర్ఎస్ నాయకులు పదవి లేదని ఆదివాసీ ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదు
- అసత్యపు ఆరోపణలు మానుకోవాలి..
- సోషల్ మీడియా వేదికగా అతస్య ప్రచారం చేస్తున్న వారిపై పోలీసుల చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మైనార్టీ నేతలు

# ముస్లింల బాంధవుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్, జనవరి 28 (ప్రభాత సమాచారం)

ఖానాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ అసత్య ప్రచారానికి తెరలేపిందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఖానాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు సయ్యద్ కరీం, సయ్యద్ ఇసాఖ్, అబ్దుల్ ఖయ్యుమ్, సయ్యద్ ఎఖ్బాల్,ముజఫర్ అలీ ఖాన్, మహమ్మద్ జహీర్ అహ్మద్ మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది కోవర్డులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎమ్మెల్యే వెడమ బొజ్జుపై ముస్లిం సమాజాన్ని దూషించారనే విషప్రచారాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. ఖానాపూర్ పట్టణంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ విగ్రహ ఏర్పాటు అంశాన్ని తెరపైకి తెచ్చి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇర్ఫాన్ అనే నాయకుడు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పట్ల అనుచితంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎమ్మెల్యేకు కనీసం సమాచారం కూడా లేకుండానే విగ్రహ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారని అది కాస్త రాజకీయం కావడంతో ఆ వివాదంలోకి ఎమ్మెల్యేను లాగేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. ఇటీవల ఖానాపూర్‌లో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తనను దూషించిన వ్యక్తిని ఉద్దేశించి మాట్లాడిన మాటలను వక్రీకరించి ఎమ్మెల్యే ముస్లిం సమాజాన్ని దూషించారంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ లో భారత తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. విగ్రహారాధనకు ఇస్లాం వ్యతిరేకమని అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి ప్రత్యామ్నాయంగా ముస్లిం పెద్దలతో చర్చించిన అనంతరం ఆజాద్ మెమోరియల్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేసినప్పటికి విగ్రహ ఏర్పాటు అనే అంశాన్ని తెరపైకి తెచ్చి ఎమ్మెల్యేను ముస్లిం సమాజానికి దూరం చేసేలా బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసిన ముస్లిం సమాజం ఎప్పటికీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు అండగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ కుట్ర రాజకీయాలను పక్కన పెట్టకపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్, ఉట్నూర్ మండల ప్రెసిడెంట్ ఖయ్యాం ఖురేషి, జన్నారం మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ మాజీ చైర్మన్ సయ్యద్ ఇసాక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సయ్యద్ నిస్సార్, మాజీ జెడ్పి కో ఆప్షన్ యూసుఫ్ అహ్మద్ ఖాన్, నాయకులు మహమ్మద్ జహీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ పట్టణ మండల అధ్యక్షులు షౌకత్ పాషా, సలీం ఖాన్, షబ్బీర్ పాషా, మండల కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్, మహమ్మద్ ఖాజా, మహమ్మద్ ముషీర్, వాజిద్, మిర్జా పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు




బీఆర్ఎస్ కార్యకర్త ఇర్ఫాన్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు

# ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**
**మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు**





కెరమెరి, జనవరి 28 (ప్రభాత సమాచారం)

ఆదివాసీ సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం కెరమెరి మండలంలోని పెద్ద కరంజీవాడ గ్రామంలో పుష్య అమావాస్య సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి నాగోబా ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేను సంప్రదాయ డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు. పుష్య మాసం ఆదివాసీలకు అత్యంత పవిత్రమైనదని, ఆదివాసీలందరూ ఎంతో నియమనిష్టలతో నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పెర్సాపెన్‌లను పూజిస్తారని చెప్పారు. అందుకే ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఇతరుల కంటే భిన్నంగా ఉంటాయని, ప్రకృతినే దైవంగా భావించి పూజలు చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారమని పేర్కొన్నారు. నేటి యువత సంస్కృతి సంప్రదాయాలను మరిచి, కొత్త సంస్కృతిని అవలంభించడం సరైనది కాదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రావు, మార్లవాయి సార్మెడి జుగ్నక్ దేవురావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంద్రం శేకు, గ్రామ పటేల్ కుమ్ర భీంరావు, పెద్దలు మెస్రం అంబాజీ, వివిధ గ్రామాల పటేళ్లు, సార్మేడిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పునరావాస గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్, జనవరి 28 (ప్రభాత సమాచారం)

కడెం మండలం కొత్త మద్దిపడగ గ్రామంలో పునరావాసితులైన మైసంపేట్, రాంపూర్ గ్రామాల ప్రజలకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పునరావాస గ్రామాల ప్రజలకు కల్పిస్తున్న వసతులపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పునరావాసం పొందిన ప్రజలకు కేటాయించిన వ్యవసాయ భూములను సాగుకు యోగ్యంగా మార్చాలని ఆదేశించారు. పనులకు సంబంధించిన సమాచారాన్ని శాఖల వారీగా సమీక్షించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామస్తులకు కల్పిస్తున్న అన్ని మౌలిక వసతులను అత్యంత నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. గ్రామస్థుల పంట భూములకు సంబంధించి రెవెన్యూ పట్టాల కోసం ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మిగిలిన పనులన్నీ వెంటనే పూర్తిచేయాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌లు, జిల్లా అటవీ శాఖ అధికారి నాగిని భాను, ఆర్డీవో రత్నకళ్యాణి, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ఇక నగర పాలన

మంచిర్యాల, జనవరి 28 (ప్రభాత సమాచారం)

మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్గా మారుస్తూ సీడీఎంఏ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ టీకే. శ్రీదేవి మంగళవారం జీవో విడుదల చేశారు. మంచిర్యాల మున్సిపాలిటీలో నస్పూర్ మున్సిపాలిటీతో పాటు హాజీపూర్ మండలంలోని పోచంపాడ్, గుడిపేట్, నర్సింగాపూర్, నంనూరు, చందనాపూర్, ముల్కల్ల, కొత్తపల్లి, వేంపల్లి జీపీలను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. వీటికి సంబంధించిన రికార్డులన్నీ వెంటనే మంచిర్యాల మున్సిపాలిటీకి అప్పగించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. జీపీల్లోని రశీదులు, రికార్డులు, మినట్స్ బుక్లను సీజ్ చేయడంతోపాటు, ఇప్పటికే ఉన్న బ్యాంక్ అకౌంట్ల స్థానంలో కొత్త బ్యాంక్ అకౌంట్ 'ది మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్' పేరిట ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకులో తీసుకోవాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. పూర్తి రికార్డులతోపాటు, అందుకు సంబంధించిన రిపోర్టును ఫిబ్రవరి 6లోగా మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ తీసుకోవాలన్నారు. మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ నెల 26తో ముగియగా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారు.

జీవో విడుదల చేసిన సీడీఎంఏ కమిషనర్ శ్రీదేవి

